ప్రజాశక్తి

ఆదివారం 30 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

బాలికపై సామూహిక అత్యాచారం

- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- ఐదుగురు నిందితులు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డిఎస్‌పి

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి మురళీ కృష్ణ

ప్రజాశక్తి - రేపల్లె

బాలికను నమ్మించి ఇంటి నుంచి బయటకు తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలపరిధిలోని సజ్జవారిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. వేమూరు మండలం పెరవలి గ్రామానికి చెందిన పద్యాల చైతన్య, బాధిత బాలిక గతంలో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి ▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

జిల్లా అభివృద్ధికి కృషి

- జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

బాలికపై సామూహిక అత్యాచారం

(మొదటిపేజీ తరువాయి)

వారు సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో చైతన్య రాత్రి 10 గంటల సమయంలో ఫోన్ చేసి ఊరు చివరకు రావాలని చెప్పాడు. దీంతో బాలిక అక్కడకు వెళ్లింది. అనంతరం పొలాల్లోకి తీసుకెళ్లాడు. అప్పటికే చైతన్య స్నేహితులు జొన్నకూటి వెంకటేష్, ఎడాలి పవన్ కుమార్, వీరంకి సతీష్, వీరంకి వేణు ఘటన స్థలం వద్ద వేచియున్నారు. అనంతరం ఐదుగురు కలిసి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డారు. విద్యార్థిని ఇంటికి వచ్చి జరిగిన విషయం గురించి తల్లిదండ్రులకు చెప్పి బోరున విలపించింది. వారు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఐదుగురు నిందితులు అరెస్టు: డిఎస్‌పి

బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు రేపల్లె డిఎస్‌పి మురళీకృష్ణ తెలిపారు. రూరల్ సిఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం.. వేమూరు మండలం పెరవలి గ్రామానికి చెందిన పద్యాల చైతన్య, జొన్నకూటి వెంకటేష్, ఎడాలి పవన్ కుమార్, వీరంకి సతీష్, వీరంకి వేణు స్నేహితులు. చైతన్య ద్వారా బాలికకు ఫోన్ చేయించి పొలాల్లో తీసుకెళ్లి సామూహిక అత్యాచానికి పాల్పడ్డారు. నిందితుల్లో ఎడాలి పవన్‌కుమార్, పద్యాల చైతన్య మైనర్లు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్టు చేశారు. నిందితులపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. అత్యాచారం కేసులోని నిందితులను త్వరితగతిన పట్టుకొనేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా డిఎస్‌పి అభినందిచారు. ఈ సమావేశంలో రేపల్లె రూరల్ సిఐ మల్లికార్జునరావు, పట్టణ సిఐ నజీర్ బేగ్, అడవులదీవి ఎస్ఐ వెంకట రవి, చెరుకుపల్లి ఎస్ఐ వై సురేష్, పోలీసు సిబ్బంది వెంకటేశ్వర రావు, బాలకృష్ణ, మీరావలి, కుటుంబరావు, శ్యాంబాబు, రవి కిరణ్, మహిళా పోలీసు ఊర్మిళ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్ఐ వెంకటేశ్వరరావుకు అవార్డు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండల పరిధిలో గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పటిష్టమైన విధి నిర్వహణతో తనదైన శైలిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించిన గిద్దలూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ తోట వెంకటేశ్వరరావుకు అవార్డు లభించింది. ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గరుడ సుమిత్ సునీల్ ప్రశంసాపత్రం ఇచ్చి అభినందించారు.

మున్సిపాలిటీలో అధికారం మాదే..

అధికారులపై విరుచుకుపడ్డ వైస్ చైర్మన్ ఇస్మాయిల్

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పోయిందే కానీ... ఇక్కడ మున్సిపాలిటీలో తమదే అధికారం అన్న విషయాన్ని అధికారులు గుర్తించాలని... తామింకా బతికే ఉన్నామని తెలుసుకోవాలని మున్సిపల్ అధికారులను వైస్ చైర్మన్ ఇస్మాయిల్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. వైసిపి రాష్ట్రంలో అధికారం కోల్పోయిందని, అధికారులు ఇక్కడ ఉన్న పాలకపక్షాన్ని విస్మరిస్తున్నారని, సకాలంలో చేయాల్సిన బిల్లులు కూడా చేయడం లేదని అన్నారు. మార్కాపురం మున్సిపాలిటీలో జనరల్ ఫండ్ నుంచి రెండు కోట్ల మేర బిల్లులు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ బిల్లులు ఎవరు ఆపమన్నారో చెప్పాలని అధికారులపై ఒత్తిడి తెచ్చారు. స్పందించిన కమిషనర్ ఇ కిరణ్ మాట్లాడుతూ తమను బిల్లులు ఇవ్వొద్దని ఎవరూ చెప్పలేదని అన్నారు. ఫండ్స్ లేకనే కొంత జాప్యం జరుగుతోందని అన్నారు. జరిగిన పనుల్లో సీనియార్టీ ప్రకారం బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలుగు కొండయ్య మున్సిపాలిటీలో జరుగుతోంది అవినీతి పాలన అంటూ ఆరోపణలకు దిగారు. మున్సిపాలిటీ వినియోగిస్తున్న డీజిల్, నీటి పైపులైన్లలో అవినీతి జరిగిందని ఆరోపించారు. దీనిపై మున్సిపల్ చైర్మన్ బాలమురళీకష్ణ స్పందించారు. ఒక్క వార్డుకు 30 నుంచి 40 పైపుల వరకు ఇచ్చినట్లు తెలిపారు. 30 పైపులు 5 లక్షలకు పైగా ఖరీదు ఉంటుందన్నారు. పూర్తిస్థాయిలో పైపుల్లో, డీజిల్‌లో అవినీతి జరిగి ఉంటే తేల్చాలన్నారు. సమావేశంలో మరో వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పటాన్ అమిరుల్లా ఖాన్, సయ్యద్ అబిదా కాసిం, పలువురు కౌన్సిలర్లు, మేనేజర్ శ్రీనివాసన్, ఆదినారాయణ, టీపీబిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పింఛన్: ఎంపిడిఒ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అర్హులైన ప్రతి పింఛన్దారునికి ఇంటి వద్దనే పెన్షన్ అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో తోట చందన అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హాలులో విద్యా సహాయకులు, పంచాయతీ కార్యదర్శులతో పెన్షన్ పంపిణీకి సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తోట చందన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పింఛన్ దారునికి జూలై 1వ తేదీ ఉదయం 6 గంటలకు నూతనంగా మంజూరైన పింఛన్ నగదును అందజేయాలన్నారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు మొదలైన పదకొండు కేటగిరీల పింఛనుదారులకు నాలుగు వేల రూపాయల నగదుతో పాటు జూలై పెన్షన్‌తో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మూడు వేల రూపాయల పెరుగుదల సహా ఏడు వేల రూపాయల నగదును సచివాలయ ఉద్యోగులు అందజేస్తారని తెలిపారు. అలాగే వికలాంగులు, పక్షవాతం, డయాలసిస్ మొదలైన వారికి ఇంటి వద్దనే పెన్షన్ అందజేస్తామన్నారు. పింఛనుతో పాటు పెన్షన్ పంపిణీ ధృవీకరణ పత్రం, పెన్షనర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన లేఖను అందజేస్తారన్నారు. పాత పింఛను పాస్ పుస్తకంలో నమోదు ఉండదు. పింఛనుదారుల నుంచి రసీదు తీసుకోబడుతుందని ఆమె వివరించారు. ప్రజలు సచివాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దనే పింఛన్ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, విద్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యకాసం నాయకురాలు వంజా రాములమ్మ మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి: మండలంలోని దేవరపాలెంలో సిపిఎం సభ్యురాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు వంజా రాములమ్మ మృతి చెందారు. శనివారం సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ గతంలో రాములమ్మ గ్రామంలో మహిళలను కూడగట్టి బెల్టుషాపులకు వ్యతిరేకంగా, కూలీ రేట్లు పెంపు కోసం పోరాడిందని అన్నారు. నివాళులర్పించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు, మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, సిపిఎం మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, తొట్టెంపూడి రామారావు, క్రిష్టిపాటి చిన్నపురెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి వీరెపల్లి వెంకయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం

కీర్తిపాడు - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.01/2024 **టెండర్ ప్రకటన** **ది : 26-06-2024**

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం కీర్తిపాడు గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కీర్తిపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2024 ఉదయం 10-00 గంటల నుండి 12-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 12-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	2	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.

2 . గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.

3 . పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **ఎ.బాలకృష్ణ,** పంచాయతీ కార్యదర్శి
కీర్తిపాడు గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం

నాగన్నపాలెం - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.01/2024 **టెండర్ ప్రకటన** **ది : 26-06-2024**

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం నాగన్నపాలెం గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. నాగన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2024 ఉదయం 02-00 గంటల నుండి 04-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 04-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.

2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.

3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **ఎ.బాలకృష్ణ,**పంచాయతీ కార్యదర్శి
నాగన్నపాలెం గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం

రాచవారిపాలెం - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.01/2024 **టెండర్ ప్రకటన** **ది : 26-06-2024**

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం రాచవారిపాలెం గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. రాచవారిపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2024 ఉదయం 10-00 గంటల నుండి 12-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 01-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.

2 . గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.

3 . పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **జి.శ్రీకాంత్,** పంచాయతీ కార్యదర్శి
రాచవారిపాలెం గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా

మహారాజశ్రీ ఒంగోలు అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS NO : 150/2009

Between

పమిడి ఆదిలక్ష్మి మరియు ఇతరులు .... వాదులు

మరియు

పమిడి రమేష్ కుమార్ @ రమేష్ మరియు ఇతరులు .... ప్రతివాదులు

To

D13) పమిడి ఇందిరమ్మ,భర్త లేటు లక్ష్మీనారాయణ, వయసు 50 సంవత్సరాలు, హిందూ గృహిణి.

D14) పమిడి శివకృష్ణ,తండ్రి లెట్ లక్ష్మీనారాయణ, వయసు35 సంవత్సరాలు, హిందూ సాఫ్ట్‌వెర్ ఇంజనీర్.

D15) పమిడి రాము,తండ్రి లేటు లక్ష్మీనారాయణ, వయస్సు 32 సంవత్సరాలు హిందూ ఉద్యోగి.

పై వారి అందరి నివాసం కె.వి పాలెం గ్రామం చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు మీకు నోటిసు నిమిత్తం తేది : 22-07-2024 కు వాయిదా వేసి ఉన్నారు ఆ రోజు ఉదయం 10.30గంటలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపు కొనవలెను లేనిచో కోర్టు వారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

గ్రామ పంచాయతీ కార్యాలయం

గన్నవరం గ్రామము, యద్దనపూడి మండలం

ఆర్.ఓ.సి.నెం:04/2024 **టెండర్ ప్రకటన** **తేదీ: 29-06-2024**

బాపట్ల జిల్లా, యద్దనపూడి మండలం, గన్నవరం గ్రామ పంచాయతిలో తేది 01-07-2024వ సంవత్సరం నుండి తేది: 30-06-2025వ సంవత్సరం వరకు ఒక సంవత్సర కాలానికి పనిచేయుటకు గాను ఈ దిగువ తెల్పిన సిబ్బంది పనిచేయుటకు సీలు వేసిన టెండర్లను తేది:03-07-2024 ఉదయం 11.00గం.ల వరకు ఈ దిగువ సంతకం దారు వద్దగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని గన్నవరం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్వీకరించబడును. సదరు సీలు వేసిన టెండర్లను అదేరోజు అదే ప్రదేశములో ఉదయం గం.11.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు ఆయా ఐటమ్ కు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి టెండరులో పాల్గొనవచ్చును. ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. ఏకారణం చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పంచాయితీ కార్యదర్శికి అధికారం కలదు. మిగిలిన విషయాలు ఆఫీసు పనివేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా వివరము	చెల్లించివలసిన ధరావత్తు మొత్తం రూ.
1.	తేదీ :01-07-2024 వ సం.నుండి 30-06-2025 సం.వరకు	
2.	స్వీపర్ రోజువారి కూలీపై పనిచేయుటకు (2 స్వీపరు పోస్టులు) తేదీ:01-07-2024 వ సం.నుండి 30-06-2025 సం.వరకు	రూ 100/-
3.	ఎలక్ట్రిషియన్ రోజు వారి కూలీ పని చేయుటకు తేదీ: 01-07-2024 వ సం.నుండి 30-06-2025సం.వరకు	రూ 100/-
	టర్న్ కాక్ రోజువారి కూలీపై పనిచేయుటకు	రూ 100/-

గమనిక :- 1. పంచాయితీ నిధుల సమృధిగా ఉన్నప్పుడు మాత్రమే జీతాలు చెల్లింపులు చేయబడును.

2.టెండర్లకు సంబంధించిన ఏ విషయములోనైననూ ఏన్యాయ స్థానంలో ఫిర్యాదు చేయరాదు.

3. పంచాయితి కార్యాదర్శిగారిచే ఎప్పటికప్పుడు జారీ చేయబడు ఆదేశాలను టెండరుదారు తప్పక పాటించవలెను.

సం/- **పి.ప్రభాకరరావు,**
పంచాయతి కార్యదర్శి, గన్నవరం,
యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా.

సిఎస్ పురంలో అక్రమ కట్టడాల కూల్చివేత

ప్రజాశక్తి-సిఎస్ పురం

సిఎస్ పురం పంచాయతీ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 147/1లో కొందరు హైకోర్టు ఆదేశాలను పాటించకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. గత రెండు రోజుల క్రితం స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్‌లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించు కోవాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీలో దండోరా వేయించారు. అయితే ఆక్రమణదారులు తమ ఇష్టానుసారంగా కట్టడాలు నిర్మిస్తుండటం వల్ల శనివారం రెవెన్యూ అధికారులు మూడు జెసిబిలతో అక్రమ కట్టడాలను కూల్చడం ప్రారంభించారు. అయితే అక్కడే నివాసం ఉంటున్న కొందరు ఎస్టి కాలనీవాసులు తమ ఇల్లు కూలిస్తే తాము ఎక్కడ నివాసం ఉండాలని, తమకు ఎక్కడైనా నివాసం ఉండేందుకు ఇళ్ల స్థలాలు చూపించాలని అడ్డువచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు నిర్మించుకొని నివాసముంటు న్నామని, కూలి పనులు చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్నామని, ఒక్కసారిగా మా గుడిసెలను కూల్చివేస్తే మా పరిస్థితి ఏంటని ఎస్టీ కాలనీ మహిళలు జెసిబికి అడ్డుగా నిలబడ్డారు. దీనితో పనులను నిలుపుదల చేశారు. విషయం రెవెన్యూ అధికారులకు చేరవేయడంతో తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా సంఘటన ప్రదేశానికి చేరుకొని అచ్చటి పేదలతో మాట్లాడారు. తమ ఇల్లు కూలిస్తే తాము చావడానికైనా సిద్ధమని, తాము ఎక్కడ బతకాలని తహశీల్దారు ముందు వారు వాపోయారు. ఈ సందర్భంగా

అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్న అధికారులు

తహశీల్దారు మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్ పరిధిలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నాయని, ఎవరూ కూడా అక్రమ కట్టడాలు నిర్మించుకూడదని తెలిపారు. తాము చట్ట ప్రకారం పోతున్నామని వారికి సమాధానం ఇచ్చారు. అర్హత కలిగిన వారు ఇళ్ల స్థలాల కోసం తగు ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను పరిశీలించి తగు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమ కట్టడాలు నిర్మించడం గాని, ఆక్రమించుకోవడం గాని చేస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కట్టడాల కూల్చివేతలో భాగంగా లాకా బాలరాజు అనే వ్యక్తి ఇంటిని కూల్చివేస్తుండగా బాలరాజు పురుగుల మందు డబ్బా పట్టుకొని తన ఇంటిని కూలిస్తే తాను ఇక్కడే పురుగుల మందు తాగి చనిపోతానని బెదిరించడంతో అధికారులు జోక్యం చేసుకొని సర్దిచెప్పారు.

దళారులు, రాజకీయ అండ ఉన్నవారికే ఇళ్ల పట్టాలు

సిఎస్‌పురం పంచాయతీలో రాజకీయంగా అండ ఉన్నవారికి, దళారులకు మాత్రమే అధికారులు పట్టాలు మంజూరు చేశారని, పేదల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని సిపిఎం మండల కార్యదర్శి ఉసా వెంకటేశ్వర్లు ఆరోపించారు. సిఎస్ పురం పంచాయతీలో గత 20 సంవత్సరాలుగా చట్టబద్ధంగా పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన దాఖలాలు లేవు. దీని ద్వారా దళారులు ఎక్కువైపోయి అధికారులతోనూ రాజకీయ నాయకులతోనూ కుమ్మక్కై అక్రమంగా పట్టాలు సంపాదిం చుకొని పేదలకు అమ్ముతున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న పేదలకు పంచాయతీ పాలకవర్గాలు గాని, ఎమ్మెల్యేలు గానీ పట్టించుకున్న పరిస్థితులు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు ఇళ్ల స్థలాలు కావాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించుకున్న ప్పటికీ ఏ ఒక్క తహశీల్దారు కూడా ఇంతవరకు పేదల పట్టాల గురించి పట్టించుకోలేదన్నారు. దీనితో కనీసం గుడిసెలు వేసుకోవడానికి కూడా స్థలాలు లేక పేదలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శనివారం అధికారులు నేలమట్టం చేసిన గుడిసెల్లో దాదాపు 12 సంవత్సరాలుగా పేదలు నివాసం ఉంటున్నారని, ఇలా కూల్చివేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పేదలకు తగు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

లారీ కిందపడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండలో లారీ కిందపడి కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. వెల్డింగ్ షాపులో పనిచేస్తున్న కార్మికుడు ఎస్‌కె జానీ(35) పని నిమిత్తం దేవి సీ ఫుడ్స్ దగ్గరకు వెళ్లాడు. ఆ ప్రాంతంలో పని చేస్తూ ఓఆర్ఎస్ తాగుదామని షాపునకు వెళ్లి తిరిగి వస్తూ అక్కడ రెండు లారీలు ఉండడంతో ఒక లారీ వెళ్లిన తర్వాత మరో లారీ రాదనే ఉద్దేశంతో రోడ్డు దాట బోతుండగా లారీ జానీ పైకి ఎక్కింది. దీంతో జానీ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం తెలియడంతో ఘటనా స్థలానికి ఎస్ఐ బేగ్ వెళ్లి పరిశీలించారు. ఏలూరుకు చెందిన జానీ వెల్డింగు కార్మికుడిగా సింగరాయకొండలో పనిచేస్తూ ఇలా ప్రమాదం జరిగి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో విలేకరి మృతి

ప్రజాశక్తి-కంభం రూరల్

డి కాశింపీరా (ఫైల్)

కంభం పట్టణంలో శుక్రవారం రాత్రి ఫ్లైఓవర్ వద్ద బైక్‌పై వస్తున్న (విశ్వాస్ టీవీ రిపోర్టర్) దూదేకుల కాశింపీరా(42)ను బొలెరో వాహనం ఢీకొనటంతో తీవ్ర గాయాలయ్యాయి. కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మృతి చెందారు. కాశింపీరాకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి-కురిచేడు

ఆదివారం కురిచేడు సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడీవో శివశంకర్ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని విభాగాల అధికారులు, సర్పంచులు, ఎంపిటీసీలు హాజరు కావాలని ఆయన కోరారు.

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి-కంభం రూరల్

దాతల సహకారం అభినందనీయమని, విద్యాభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని లక్ష్మీకోట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వేణుగోపా లచారి అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీకోట ప్రాథమిక పాఠశాలలో దాత తాటికొండ వెంకట్రావు సహకారంతో విద్యార్థులకు పలకలు, రాతపుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు దాతను అభినందిస్తూ దాతృత్వం వల్ల విద్యార్థులకు సేవా సహకారాలపై ప్రాథమిక దశలోనే అవగాహన కలుగుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వేణుగోపాలచారి, ఉపాధ్యాయిని అభిగ్రెల్ పాల్గొన్నారు.

ఎంపిపి పాఠశాల మూసివేత

ప్రజాశక్తి-రాచర్ల: రాచర్ల మండలం పాలకవీడు పంచాయతీ ఒబులరెడ్డిపల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలను మూసివేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు వి గిరిధరశర్మ, ఏ శివకోటేశ్వరరావు తెలి పారు. 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా జూన్ 18వ తేదీన ఎంఈఓ వి గిరిధర్‌శర్మ, ఏ శివ కోటేశ్వరరావు తనిఖీ చేయగా పాఠశాలలో విద్యార్థులు ఎవరూ లేరు. ఆ పాఠశాలలో విద్యార్థులు చేరతారనే సూచనలు కూడా లేకపోవడంతో స్కూల్ మూసివేయాలని నిర్ణయించుకొని ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేశారు. పాఠశాలలు పున: ప్రారంభం అయి 15 రోజులైనా ఆ పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు జూన్ 29వ తేదీ నుంచి ఆ పాఠశాలను మూసివేసి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయు డిని మండలంలోని మరో పాఠశాలకు సర్దుబాటు చేయనున్నట్లు మండల విద్యాశాఖాధికారులు తెలిపారు.

అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 1079

ప్రజాశక్తి-కొండపి: కొండపి పొగాకు వేలం కేంద్రానికి కామేపల్లి, పచ్చవ గ్రామాలకు చెందిన రైతులు 1079 బేళ్లు అమ్మకానికి ఉంచారు. అందులో 1,015 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 64 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర కిలో రూ.358, అత్యల్ప ధర కిలో రూ.204, సరాసరి ధర కిలో రూ.295.16 పలికిందని వేలం నిర్వహణాధికారి జి సునీల్‌కుమార్ తెలిపారు.

ఉపాధ్యాయినికి సన్మానం

ప్రజాశక్తి-జరుగుమల్లి

ఉపాధ్యాయిని ముక్కెర ప్రేమకుమారి ఎంతోమంది విద్యార్థులను అత్యుత్తమ బోధనతో ఉన్నత స్థితిలో నిలిపారని జరుగుమల్లి మండల విద్యాశాఖ అధికారి పి నాగేంద్రవదన్ అన్నారు. శనివారం మండలం బిట్రగుంట వైస్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ప్రేమకుమారి సన్మాన కార్యక్రమంలో మండలంలోని అనేక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు హాజరై ప్రసంగించారు. మొదట నెల్లూరు జిల్లాలో 1991 నుంచి 1995 వరకు పనిచేశారు. అనంతరం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలంలో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయురాలుగా ప్రేమకుమారి పని చేశారని, ప్రతి స్కూల్లో అంకితభావంతో తోటి ఉపాధ్యాయులతో గౌరవంగా ఉంటూ తన వృత్తిని కొనసాగించారని పలువురు మహిళా టీచర్లు కొనియాడారు. ప్రేమకుమారి భర్త

ముక్కెర ప్రేమ కుమారి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

గర్నిపూడి ధనరాజు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యా యుడిగా రెండు సంవత్సరాల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. గావించారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావంతో పని చేశారని పేర్కొన్నారు. అనంతరం ప్రేమకుమారి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 డి శ్రీనివాసులు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశంతో అక్రమ నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండల కేంద్రమైన సంతనూతలపాడులోని గ్రామ సర్వే నంబర్ 220/1 వాగు పోరంబోకు భూమిలో గత ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగింపు కార్యక్రమాన్ని మండల అధికారులు శనివారం చేపట్టారు. వాగు పోరంబోకు భూమిలో నిర్మించిన పార్కు

అక్రమ నిర్మాణాల తొలగింపులో పాల్గొన్న అధికారులు

ప్రహరీ గోడ రెండు ఇంటి నిర్మాణాలను తొలగింపు చేశారు. మండల డిప్యూటీ తహశీల్దారు షాజహాన్, ఎంపిడీవో శ్రీహరి, ఈఓఆర్‌డి రాధిక, వీఆర్వో విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, టిడిపి జిల్లా నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, టీడీపీ మండల మాజీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మున్సిపల్ సమావేశం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం మొక్కుబడిగా సాగింది. శనివారం స్థానిక మున్సిపల్ సమావేశ హాలులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో 10 ప్రాధాన్యత లేని అంశాలను సమావేశం ఆమోదించింది. సభలో ఎలాంటి చర్చలు లేకుండానే ప్రారంభమైన అరగంటకే ముగించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు బాపతు వెంకటరెడ్డి, ఎన్ మాణిక్యం, కమిషనర్ ఈశ్వరరాజు, మేనేజర్ పి పోతురాజు, టిడిపి కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, వైసిపి కౌన్సిలర్లు ఆముదాలపల్లి ప్రమీల, పి గంగయ్య, భీమన వెంకటరావు, పత్తి కోటేశ్వరరావు, సోమా శేషాద్రి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శనివారం కనిగిరి ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి

విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఉండే విద్యార్థినులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సరిగా ఉండటం లేదని, వసతుల కొరతతో ఇబ్బంది పడుతున్నామని విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా మెనూ ప్రకారం భోజనాన్ని అందేలా చూడాలని, వసతుల కల్పనకు నివేదిక తయారు చేయాలని హాస్టల్ వార్డెన్‌ను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించి వచ్చే ఏడాది నూతన సంవత్సర వేడుకలు ఆదర్శ పాఠశాలలోనే జరుపుకుందామని తెలియజేశారు.

జాన్సన్ సేవలు మరువలేనివి: మెప్మా పీడీ

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న జాన్సన్ సందిపోగు సేవలు మరువలేనివని మెప్మా పీడీ టి రవిబాబు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారి జాన్సన్ సందిపోగు పదవీ విరమణ సభ ఎంపీడీవో హనుమంతరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ రవికుమార్ మాట్లాడుతూ40 సంవత్సరాలుగా జాన్సన్ చేసిన సేవలు పలువురికి ఆదర్శమని అన్నారు. ఉద్యోగంతో పాటు అందరితో మాట్లాడి అందరి మన్నలను పొందిన వ్యక్తిగా ఆయన కొనియాడారు. దర్శి ఎంపీపీ గోళ్లపాటి సుధారాణి మాట్లాడుతూ తాను ఎంపీపీగా ఉన్న కాలంలో జాన్సన్ తనకు అన్ని విధాలా సలహాలు సూచనలు అందిస్తూ మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా పలు శాఖల అధికారులు కూడా జాన్సన్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జాన్సన్‌ను ఆయన సతీమణితో కలిపి పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కాకర్ల రఘురామయ్య, ఈఓఆర్‌డి గుత్తా సోమనబాబు, సిడిపిఓ భారతి, కుటుంబ సభ్యులు, బంధువులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఐటిడిఏ శ్రీశైలం పరిధిలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో నివాసం ఉండే గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని చెంచు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ అంకారావు తెలిపారు. శనివారం రాష్ట్ర రాజధాని లోని సచివాలయంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాద

మంత్రి లోకేష్‌ను కలిసిన అంకారావు

పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. చెంచు గిరిజనులకు విద్య, వైద్యం, మంచినీరు, రహదారి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని గిరిజనులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకంగా డిఎస్సీని ఏర్పాటు చేసి ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని లోకేష్‌ను కోరారు.

సింథైట్ ఫ్యాక్టరీని కొనసాగించాలి

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిసపాడు మండలం మేదరమెట్లలో నడుస్తున్న సింథైట్ మిర్చి ఫ్యాక్టరీని కొనసాగించాలని సిపిఎం కార్యదర్శి ఎం ఆంజనేయులు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజాపిర్యాదుల సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్‌తో మాట్లాడారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టి ఫ్యాక్టరీని కొనసాగించాలని అన్నారు. వెయ్యి మంది ఆ ఫ్యాక్టరీపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. అటువంటి ఫ్యాక్టరీని మూసివేయటం అమానుషం అన్నారు. ఫాక్టరీలో వెయ్యి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. కనుక చిన్న చిన్న పొరపాట్లేమైనా సరి చేసుకుని ఫ్యాక్టరీని కొనసాగించాలని కోరారు.

హై స్కూల్‌కు ప్రింటర్ బహుకరిస్తున్న నారాయణస్వామి

హైస్కూల్‌కు ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

మండలంలోని నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి తన సొంత నిధులతో రూ.16వేల విలువైన ప్రింటర్‌ను హైస్కూల్‌కు బహుమతిగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. కార్యక్రమం లో బి నరసింహారావు, ఎస్‌కె కమాలు, ఎస్ నారాయణ, కొవ్వూరి తిరుపతయ్య, సూరిశెట్టి తిరుపతయ్య, పీరయ్య, దారా రామయ్య, సూరిశెట్టి వెంకట నారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభిస్తున్న టిడిపి నేతలు

లో ఓల్టేజి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని దామావారిపాలెం సమీపంలో లో ఓల్టేజ్ సమస్యను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు విద్యుత్తు అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్లను పట్టణ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, కాకాని అశోక్ శనివారం ప్రారంభించారు. విద్యుత్తు ఈఈ మస్తాన్‌రావు సూచనలు మేరకు ఎఈ శివప్రసాద్, ఎఎల్ఎంలు విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి 10 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. దామావారిపాలెం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, విద్యుత్తు శాఖ ఎఎల్ఎంలు సురేష్, కాంట్రాక్టర్ వెంకట్రావు పాల్గొన్నారు.

కౌలు రైతు గుర్తింపు కార్డును పొందాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

కౌలుకు సాగు చేసే రైతులు తప్పనిసరిగా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని మండల వ్యవసాయ అధికారి టి బాలాజీ గంగాధర్ తెలిపారు. 2024, 25వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కౌలుకు సాగు చేసే రైతులు భూమి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్, పొలం పాస్ పుస్తకం లేదా వన్ బి జిరాక్స్, కౌలుదారుని ఆధార్ కార్డు జిరాక్స్, కౌలుదారుని పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు రెండు తీసుకొని సంబంధిత గ్రామ వీఆర్వో, వివిఎలను సంప్రదించి కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని కోరారు. వీటి ద్వారా 11నెలల పాటు కౌలుకు సాగు చేసే పంటపై కౌలుదారునికి హక్కు కలిగి సాగు చేసిన పంటలపై బీమా, ఇతర పథకాలు పొందవచ్చునని తెలిపారు.

అనారోగ్యంతో కామ్రేడ్ నిమ్మగడ్డ మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

మండలంలోని పెద్దపులివరు పంచాయతీలోని అక్కివారిపాలెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ నిమ్మగడ్డ రామస్వామి (102) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృత దేహానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ పూలమాల వేసిన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ రామస్వామి సిపిఎం సభ్యునిగా కొనసాగుతూ పాత రేపల్లె తాలూకాలోని జరిగిన అనేక భూ పోరాటాలు, కూలిరేట్ల పోరాటాల్లో ఉద్యమించారని అన్నారు. కామ్రేడ్ చల్లపల్లి నారాయణ రావుకు సన్నిహితునిగా ఉంటూ దివి సీమలో జరిగే భూ పోరాటాల్లో ఆయనతో కలిసి పాల్గొన్నారని అన్నారు. సీనియర్ కమ్యూనిస్టు నాయకులపై నిర్బంధ సమయంలో గ్రామంలో ఆశ్రయం కల్పించి అండ దండలుగా ఉండే వారని కొనియాడారు. దీనిలో భాగంగా చల్లపల్లి నారాయణరావు స్తూపాన్ని అక్కివారిపాలెం గ్రామంలో ఏర్పాటుకు కృషి చేశారన్నారు. నారాయణరావు వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా సంస్మరణ సభలు నిర్వహించేవారని అన్నారు. అందుకుగాను అయ్యే ఖర్చు తానే భరించిన సంఘటనలు ఉన్నాయన్నారు. తన తుది శ్వాస వరకు సిపిఎం సభ్యునిగా కొనసాగుతూ యువతను సిపిఎం వైపు మళ్లే విధంగా కృషి చేశారని అన్నారు. 1988లో పెదకూల వారు సర్పంచి ఎన్నికల్లో సిపిఎం తరఫున పోటీ చేసి స్వల్పం మెజార్టీతో ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. అయినప్పటికీ నిరంతరం సిపిఎంకు అండగా ఉండే వారన్నారు. రామస్వామి మృతి ఆయన కుటుంబానికి, పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి వెంకటరామయ్య, జి నాగరాజు, రాంబాబు, జి సుధాకర్, పి మనోజ్, డేవిడ్, పి అహరోను పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న కొత్తపేట వాసులు

నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరిస్తారని ఎంఎల్ఎ కొండయ్య అన్నారు. ఈపాటికే సమస్యలను గుర్తించామని అన్నారు. ఒక్కొక్కటిగా అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో కొత్తపేటకు చెందిన శంభు ప్రసాద్, మధుబాబు, అడ్డగడ్డ రామయ్య శనివారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారు కొత్తపేటలో రోడ్లు, డ్రైనేజీ సమస్య గురించి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యకు వివరించారు. సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. రోడ్లు, డ్రైనేజీ ఇతర సమస్యలన్నీటిని అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రిన్సిపల్ సుధాకరరావుకు వీడ్కోలు

ప్రజాశక్తి - రేపల్లె

ప్రిన్సిపాల్ సుధాకరరావు దంపతులకు సన్మానం

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన పార్లపల్లి సుధాకర రావు ఉద్యోగ విరమణ మహోత్సవం కాలేజీలో శనివారం వేడుకగా నిర్వహించారు. ఈసందర్భంగా సుధాకరరావు ధర్మపత్ని పద్మావతిని గజమాలతో ఘనంగా సన్మానించారు. కుమారుడు బ్యాంకు మేనేజర్ గౌతమ్, కోడలు శాంతి ప్రియ, బంధువులు పరమేష్ ఉత్తేజభరితమైన ప్రసంగాలు చేసారు. సభలో కేంద్ర సాహిత్య జాతీయ అకాడమీ యువ పురస్కార అవార్డు గ్రహీత మంత్రి కృష్ణమోహన్, ఈనాడు అంతర్యామి రచయిత, తెలుగు అధ్యాపకులు గోలి రామచంద్రరావు, వ్యాస దాస కళా రత్న డాక్టర్ బాబావలిరావు, సినిమా రచయిత జగదీశ్ వివరించిన సన్మాన పత్రాలు సభికులను సమ్మోహన పరిచాయి. జిల్లా ఆఫీసర్ పి యర్రయ్య మాట్లాడుతూ సుధాకరరావు ఆంగ్ల అధ్యాపకులుగా ఇంటర్మీడియట్ ఒకేషనల్ టెక్స్ట్ బుక్ కమిటీ మెంబర్‌గా, అసోసియేషన్ నాయకులుగా, ప్రిన్సిపల్‌గా చేసిన సేవలను కొనియాడారు. వివిధ బాధ్యతలతో 12ఏళ్ల నుండి ప్రిన్సిపాల్‌గా చేసి రాష్ట్ర స్థాయిలో రికార్డ్ సృష్టించారని అన్నారు. గుంటూరు రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ జికె జుబేర్ మాట్లాడుతూ మంచి ఫలితాలతో స్టేట్ ర్యాంక్స్ సాధించి చరిత్ర సృష్టించారని అన్నారు. సభకు స్థానిక ప్రిన్సిపల్ కృష్ణకుమారి అధ్యక్షత వహించారు. సభలో పాండు రంగారావు, ప్రిన్సిపాల్స్ బాలమోహన్, శేఖర్ బాబు, వివి కృష్ణారెడ్డి, రాష్ట్ర గ్రంథ పాలకుల నాయకులు రమేష్ బాపట్ల, గుంటూరు, పల్నాడు ప్రకాశం జిల్లాల ప్రిన్సిపాల్స్, స్థానిక జెఎల్‌బి కాలేజీ ప్రిన్సిపల్ ఫైరోజ్ సుల్తానా, పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్, జిజెసి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సాయం

ప్రజాశక్తి - నిజాంపట్నం

బాధితులకు సహాయం అందజేస్తున్న రెడ్‌క్రాస్

ఆపదలో ఉన్నవారిని రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడు ఆదుకుంటుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె గౌరీ శంకర్ అన్నారు. మండలంలోని అడవులదీవి పంచాయతీలోని మేకావారిపాలెంలో యేమినేని కోటేశ్వరరావు, మేకా రమణకు చెందిన పూరిళ్లు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధం అయ్యాయి. దీంతో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటిపైన కప్పుకోవడానికి టార్పాలిన్, స్టీల్ సామాగ్రి, నిత్యవసర సరుకులు, కూరగాయలు శనివారం అందజేశారు. తీర ప్రాంతంలో తామెప్పుడు సేవా, సహాయం చేయడానికి ముందుంటామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసు, షెల్టన్ సెక్రెటరీ డి బసవరాజు, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాసు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ బంద్ వివరాలు వెల్లడిస్తున్న నాయకులు

4న విద్యా సంస్థల బంద్

ప్రజాశక్తి - రేపల్లె

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జూలై 4న విద్యా సంస్థలు బంద్ చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం సూర్యప్రకాష్ తెలిపారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ వైఖరివల్ల నీట్ పేపర్ లీకేజీతో వైద్య విద్యార్థులు నష్టపోవటం, ప్రభుత్వ రంగంలో విద్యా సంస్థలు 61వేల పాఠశాలలను మూసివేశారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ విద్యా రంగం విచ్చలవిడిగా పెరగటం వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. కేంద్రప్రభుత్వ విధానాలను వివిధ యూనివర్సిటీల్లో ప్రశ్నిస్తున్న విద్యార్థులపై పెడుతున్న అక్రమకేసులు ఎత్తివేయాలని కోరారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయిలో విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు వై నవీన్ కుమార్, సహాయ కార్యదర్శి వై నాగార్జున, పి ప్రవీణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి టి వెంకటేశ్వర్లు

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక కోర్టు హాలులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 93 కేసులు పరిష్కారమైనట్లు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు తెలిపారు. వీటిలో 11సివిల్, 76 క్రిమినల్, ఆరు ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. రూ.25లక్షల క్లైమ్ కింద కక్షిదారులకు అందజేసినట్లు తెలిపారు. సత్వరం న్యాయం లోక్ అదాలత్ ద్వారానే పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి రూప శ్రీ, న్యాయవాదులు డిఎస్ హరికుమార్, కృష్ణారావు, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకిలో మాట్లాడుతున్న జడ్జిలు వెంకటనాగలక్ష్మి, సీత

అద్దంకి : రాజీ మార్గమే రాజమార్గమని, చిన్న చిన్న సమస్యలను ఇంటి వద్ద పరిష్కరించుకుంటే కాలంతోపాటు నగదు కూడా ఆదా అవుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి వెంకట నాగలక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సీత అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. 105 క్రిమినల్, 8మనోవర్తక, 4కుటుంబ తగాదాలు, 2చెక్ బౌన్స్, 4 గృహహింస కేసులు పరిష్కరించారు. అనంతరం సింగరకొండలోని శ్రీ కష్ణజీవుల జాతీయ సేవా వృద్ధ సేవ ఆశ్రమాన్ని సందర్శించారు. వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందించే సేవలు గురించి పరిశీలించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, ప్రెసైడింగ్ ఆఫీసర్స్ ఎం గృహలక్ష్మి, ప్రకాష్, నాగేశ్వరరావు, హేమ, గ్రీవాచారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
ఆదివారం 30 జూన్ 2024

కలెక్టర్‌ను కలిసిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను చర్చించారు.

కలెక్టర్‌ను సన్మానిస్తున్న మాగుంట

కలెక్టర్‌కు అభినందనలు

జిల్లా కలెక్టర్‌ను ఎ. తమీమ్ అన్సారియాను సర్పంచుల సంఘం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీరభద్రాచారి ఆధ్వర్యంలో సర్పంచులు అభినందించారు.కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసిన ఘనంగా సత్కరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం ఉపాధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, రాము యాదవ్, నడిపి భాగ్యమ్మ కోటయ్య , శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కిట్లు అందజేత

ప్రజాశక్తి-సంతనూతలపాడు : సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్ హెచ్‌డబ్ల్యూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం 60 మంది విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్‌ను సర్పంచ్ దర్శి నాగమణి, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్ విడివిడిగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ వాసులు పాలేటి శ్రీను, బంగారు , పి సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమంతరావుకు సన్మానం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్ : గిద్దలూరు మండల తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న వి హనుమంతరావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు సిద్ధార్థ, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, విఆర్‌ఓ సంఘం నాయకులు వైపి రంగయ్య, విఆర్‌ఎ సంఘం నాయకులు ఆంజనేయులు, గ్రామ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది హనుమంతరావును సన్మానించారు.

అంజయ్యకు సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం తహశీల్దారు కార్యాలయంలో అటెండర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన పోటు అంజయ్యను శనివారం తహశీల్దారు కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. అంజయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు, సమన్వయ కమిటీ చైర్మన్ జిడ్డు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు మాండ్ల సుబ్బయ్య, పాండు, ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్ : పీజీ సెట్ ఫలితాలలో శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. పలకిటి ముఖేష్ 87 మార్కులతో స్టేట్ మొదటి స్థానాన్ని సాధించాడు, కాలే వెంకోజీరావు 80 మార్కులతో స్టేట్ 14వ ర్యాంకు సాధించాడు, వెలమకన్నీ వెంకట సాయి సత్యలత స్టేట్ 20వ ర్యాంకును సాధించింది, తస్మీన్ భాను స్టేట్ 24వ ర్యాంకును సాధించింది. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి తదితనేలే పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్ : రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలు, వివిధ శాఖల కార్యాలయాలను కలెక్టర్ శనివారం పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్వార్డ్, డిస్పాచ్ రిజిస్టర్లను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలన్నారు. ఫైళ్ల క్లియరెన్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే 'మీకోసం'అర్జీల నిర్వహణలో మరింత అప్రమత్తత అవసరమని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు ఉన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలని ధర్నా

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

పెరిగిన కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ టమోటా ధర కిలో రూ.100 చేరిందన్నారు. మిగిలిన కూరగాయల ధరలు కూడా కిలో రూ.50 పైగా అమ్ముతున్నారని వివరించారు. ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు తలెత్తేయని విమర్శించారు. పెరిగిన ధరలు వల్ల సామాన్య,మధ్య ప్రజలను చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సబ్సిడీపై రైతు బజార్ల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కందిపప్పు, నూనె, బియ్యం ఇతర ప్రజా అవసరాలను చౌక ధరల దుకాణం ద్వారా ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, నగర కార్యదర్శి వర్గ సభ్యుడు తంబి శ్రీను, నగర నాయకులు ఎస్‌డి.హుస్సేన్, టి.మహేష్, దారా వెంకటేశ్వర్లు, మారెళ్ళ సుబ్బారావు, జి.ఆదిలక్ష్మి, టి.సురేష్, పాపని సుబ్బారావు, బి. గోవిందమ్మ, ఎస్.కె అమీరు నిషా, జి.దాసు, పోకల ప్రసాద్ పాల్గొన్నారు

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఆటో కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆటో కార్మికులకు ప్రభుత్వం సామాజిక భద్రత చట్టం చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ అన్నారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలో సిఐటియూ ఆధ్వర్యంలో వీరభద్రాపురం రూట్ ఆటో కార్మికుల యూనియన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఆటో కార్మికులంతా ఐక్యంగా సంఘటితంగా ఉండాలని అన్నారు. ఆటో కార్మికులకు ఎటువంటి భద్రత లేదని చెప్పారు. చిన్న చిన్న కారణాలు చూపి భారీ స్థాయిలో జరిమానాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆటో కార్మికులకు పార్కింగ్ స్థలాలు చూపించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన డ్రైవర్లకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని, 60 ఏళ్ల దాటిన డ్రైవర్లకు రూ.ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. డ్రైవర్లకు మరణ శాసనంగా మారిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మోటర్ వెహికల్ యాక్టు 2019 వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి సత్యనారాయణ, యూనియన్ అధ్యక్షులు టి రామాంజనేయులు, బి ప్రతాప్‌రెడ్డి, డి బుజ్జి, మౌలాలి, బి అంకయ్య, ఎం మరియా బాబు, జి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రఫీ

వైద్యశాలలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తనిఖీ

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరులోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రారంభించిన ఆసుపత్రి నిర్మాణాలను పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైద్యశాల భవన నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని 50 పడకలు ఉన్న ఆసుపత్రిని వంద పడకలుగా అప్‌డేట్ చేయవలసి ఉండగా 40 పడకల ఆసుపత్రిగా మార్చడంపై అక్కడ ఉన్న సంబంధిత వైద్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి నిర్మాణాలపై, ఆస్పత్రి అప్‌గ్రేడ్ అంశంపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు మరియు వైద్య సిబ్బంది సూచించారు. రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న వివరాల గురించించి అడిగారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

వైద్యశాలలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

మంత్రి స్వామికి ఘన సన్మానం

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజకవర్గంలో నా హ్యాట్రిక్ గెలుపు, మీ అందరి సమిష్టి కృషి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో శనివారం జరిగిన సమావేశంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. జరుగుమల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ఘనంగా సత్కరించారు. 1వ తేదీన ఫించను కార్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, ఏలూరి రాంబాబు, రైతు ఉపాధ్యక్షులు పోటు శ్రీనివాస మురళి, బెల్లం సత్యనారాయణ, దగ్గుమాటి సుబ్బారెడ్డి, పాతూరి కోటేశ్వరరావు, కొమ్మాలపాటి కృష్ణ, చదలవాడ బ్రహ్మేంద్రం, వట్టిగుంట శివాజి, యర్రి కిరణ్, కొమ్మాలపాటి ప్రవీణ్, బత్తిన పూర్ణ, నరాల సోమయ్య, అముదాలపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మంత్రి స్వామిని సన్మానిస్తున్న నాయకులు

'మరో గబ్బిలం'కు పురస్కారం

ప్రజాశక్తి-బల్లికురవ

జి సునీత

తెలుగు ఉపాధ్యాయురాలు రచయిత, కవయిత్రి గంగవరపు సునీత రాసిన 'మరో గబ్బిలం' పుస్తకానికి నెల్లూరు విశాలాక్షి పురస్కారం లభించింది. 15వ వార్షికోత్సం సందర్భంగా విశాలాక్షి నిర్వాహకులు ఏడు విభాగాల్లో ఉత్తమ రచనలు ఎంపిక చేసి సదరు రచయితలను నగదు బహుమతితో సత్కరించనున్నారు. బల్లికురవ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న సునీత కవిగా, కథా రచయితగా సుపరిచితురాలు. ఇంకా వ్యాసాలు, పాటలు కూడా రాస్తుంటారు. వీరి సాహిత్య కృషికి గుర్తింపుగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో పురస్కారాలను పొందారు. ప్రస్తుతం కవికోకిల గుర్రం జాషువా 'గబ్బిలం', ఆచార్య ఎండ్లూరి సుధాకర్ 'కొత్త గబ్బిలం' ఇచ్చిన స్ఫూర్తితో సునీత 'మరో గబ్బిలం' అనే కవితా సంపుటిని ప్రచురించనున్నారు. సామాజిక అసమానతలు పోవాలని, జాషువా, అంబేద్కర్, పూలే వంటి ఎందరో మహనీయులు కలలుగన్న సమ సమాజం రావాలని తన ఆశలను, ఆకాంక్షలను గబ్బిలంతో విన్నవించడం ఈ 'మరో గబ్బిలం' పుస్తక నేపథ్యం. సునీత సాహితీ ప్రస్థానాన్ని పలువురు ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు ప్రశంసించారు.

మాగుంటను కలిసిన ఎస్‌సి నాయకులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు మండలానికి చెందిన టిడిపి నాయకులు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని ఒంగోలులోని ఆయన కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ నాయకులు ఇస్తర్ల శ్రీనివాసరావు, కోతి కోటేశ్వరరావు, సాధు కొండలరావు, దాసరి బాబూరావు, అట్లూరి అశోక్ కుమార్ ఉన్నారు.

సుభానీని సన్మానిస్తున్న అధికారులు

మహబూబ్ సుభానీకి సత్కారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్ : జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసి ఉద్యోగ విరమణ చేయనున్న షేక్ మహబూబ్ సుభానీని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గ్రేస్ లినోరా, తోటి ఉద్యోగులు సత్కరించారు. ఈ నెలాఖరు కు ఉద్యోగ విరమణ చేయనున్న ఆఫీస్ సబార్డినేట్ షేక్ మహబూబ్ సుభానీ ఆత్మీయ వీడ్కోలు, సన్మాన సభ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గ్రేస్ లినోరా, డిపిఆర్‌ఓ ఏ. రమేష్, డివిజనల్ పిఆర్‌ఓ డి.దుర్గా ప్రసాద్ రావు, సీనియర్ అసిస్టెంట్ సుబ్బమ్మ, పబ్లిసిటీ అసిస్టెంట్ శ్రీనివాసరావు, టైపిస్టు ఇందిర, ధనలక్ష్మి పాల్గొన్నారు.

గిరిజనులకు అవగాహన

ప్రజాశక్తి- యర్రగొండపాలెం : గిరిజనులు అటవీ ఫలసాయాన్ని దళారులకు విక్రయించకుండా జీసీసీ షాపులలో విక్రయించుకొని లబ్ధి పొందాలని ఐటిడిఎ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి కోరారు. శనివారం యర్రగొండపాలెంలోని ఎంఈవో కార్యాలయంలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు అటవీ ఉత్పతులను మార్కెటింగ్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే కుంకుడు కాయలు, పాలగడ్డలు, ఉసిరి కాయలు, తేనె తదితర అటవీ ఉత్పతులను ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీసీసీ షాపులలో విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు పి ఆంజనేయులు, మల్లూ నాయక్, సార్డ్స్ సంస్థ పిఎం మారుతీకృష్ణ, ఏపిఎం మందా మరియబాబు, సంస్థ ప్రతినిధులు భాగ్యలక్ష్మి, మహాలక్ష్మి, అంకయ్య, చిన్నబాబు, సుధాకర్, సుప్రియ, ధర్మా నాయక్, గురవయ్య, విటిడిఎ సెక్రటరీలు, గిరిజనులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తున్న సిబ్బంది

వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులోని నీటి నిల్వ ట్యాంకులను పంచాయతీ అధికారులు శనివారం శుభ్రం చేయించారు. గ్రామంలోని కూరగాయల మార్కెట్ వద్ద గల వాటర్ ట్యాంకు, అద్దేపల్లి, దళితవాడలోని వాటర్ ట్యాంకులను ఖాళీ చేయించి సిబ్బందితో శుభ్రపర్చారు. ట్యాంకులను క్లోరినేషన్ చేపించినట్లు సర్పంచ్ దారా రవికిరణ్మయి తెలిపారు.

కోటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుడు కోటేశ్వరరావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెద్దపులివర్రు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బండి రామకోటేశ్వరరావు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. రామకోటేశ్వరరావు దంపతులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఎంఈఓ పి లాజర్, నీలం దేవరాజ్ హాజరై రామకోటేశ్వర దంపతులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జి స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాధవరావు దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ

ఉపాధ్యాయులు జాతినిర్మాతలు

ప్రజాశక్తి - కర్లపాలెం

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని మండల పరిషత్ అధ్యక్షురాలు యారం వనజ అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బి మాధవరావు ఉద్యోగ విరమణ సభలో ఆమె మాట్లాడారు. మాధవరావు సేవలు అభినందనీయం అన్నారు. ఎంపీడీఓ నేతాజీ మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరం అన్నారు. బి మాధవరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్ విజయశ్రీ, ఉపాధ్యాయులు ఈ పోలీసురావు, ఎం ఇందుమతి, డిఎల్ ప్రసన్నలక్ష్మి, బి రాజేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

1న పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవ్వ, తాతల పెన్షన్ రూ.4వేలు చేసి ఏప్రిల్, మే, జూన్ నెలలకు కానుకగా పెంచిన రూ.3వేలు కలిపి జులైన 1న రూ.7వేలు ఎన్టీఆర్ భరోసా ఇంటి వద్ద పంపిణీకి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొంటారని తెలిపారు.

సేవాతత్పరుడు సిల్వన్‌రాజ్

నేడు ఉద్యోగ విరమణ చేయనున్న ఇన్‌కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కురుగుంట్ల సిల్వన్‌రాజ్

ప్రజాశక్తి - శింగరాయకొండ

తాను అనుభవించిన పేదరికం తమ చుట్టు ఉన్నవాళ్ళు అనుభవించకూడదన్న ఆలోచనతో ఉన్నత ఉద్యోగం చేస్తూనే పేదల కోసం ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ప్రజలకు సేవ చేయటమే లక్ష్యంగా ఆయన జీవితం సాగింది. ఆయనే గుంటూరు ఇన్కమ్‌టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కురుగుంట్ల సిల్వన్‌రాజ్. నేడు (జూన్ 30) ఉద్యోగ విరమణ చేయనున్నారు. టంగుటూరులో జన్మించిన ఆయన 33 ఏళ్లపాటు సర్వీసులో అనేక పదోన్నత ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాదు, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, నెల్లూరు, ఒంగోలు, చీరాల ప్రాంతాల్లో ఉద్యోగం నిర్వహించారు. ఉద్యోగం చేస్తూనే పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు మొదలుపెట్టారు. ఆశాలత ఫౌండేషన్ పేరిట గత 20ఏళ్లగా అనేకమంది పేదల కోసం పనిచేశారు. విద్యార్థుల చదువులకు అండగా నిలిచారు. కొండపి, కందుకూరు, కనిగిరి నియోజకవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు అందజేశారు. చర్చిలో పాస్టర్లకు నిత్యం అండగా ఉంటున్నారు. ప్రతిఏటా డిసెంబర్లో క్రిస్మస్ వచ్చిందంటే పాస్టర్ల కుటుంబ సభ్యులకు బట్టలు, నిత్యావసర వస్తువులను అందజేసేవారు. కరోనా కష్టకాలంలో ఎంతోమంది అన్నార్తులకు అండగా నిలిచారు. పంచాయతీ కార్మికులకు, పేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. కేరళలో జరిగిన తుపాను విపత్తు కారణంగా నష్టపోయిన కేరళ ప్రజలకు లారీల ద్వారా బట్టలు, సరుకులను అక్కడికి పంపించారు. ఆయన చేస్తున్న సేవలకు కుటుంబ సభ్యులు కూడా ముందుకు వచ్చి అండగా నిలిచింది. భార్య స్నేహలత, పిల్లలు డాక్టర్ సుగుణరాజు, డాక్టర్ మౌనిక తండ్రి చేస్తున్న సేవల్లో పాలుపంచుకుంటున్నారు. పేద ప్రజల కోసం తండ్రి పడుతున్న తపనను అర్థం చేసుకొని

సిల్వన్‌రాజ్

అండగా నిలిచారు. విద్యార్థులకు, చర్చి పాస్టర్లకు, పేదలకు అండగా ఉంటున్నారు. ఆయన కుమారుడు డాక్టర్ సువర్ణరాజు జనరల్ సర్జన్‌గా, కుమార్తె డాక్టర్ మౌనిక ఆర్థోపెడిక్ డాక్టర్‌గా, తండ్రితో సమానంగా పేద ప్రజల కోసం సేవ చేయాలన్న ఉద్దేశంతో డాక్టర్లుగా పనిచేస్తున్నారు. భార్య స్నేహలత సైతం సేవా కార్యక్రమాల్లో ముందుండి పేదల కోసమే పనిచేస్తున్నారు. నేడు ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగ విరమణ చేస్తున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సేవా కార్యక్రమాల్లో తన కుటుంబం మొత్తం ముందుంటుందని సిల్వన్‌రాజు తెలిపారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సిల్వన్ రాజ్

ఆదర్శ కమిషనర్

ప్రభుత్వ వైద్యశాలలో భార్య కాన్పు చేయించిన శ్రీకాంత్

ప్రజాశక్తి - బాపట్ల

మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తోటి ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారు. తన భార్యకు ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు చేయించారు. కొద్దిపాటి ఆర్థిక వ్యసులు బాటు ఉన్న పేదలు సైతం ప్రవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు చేయించి ప్రభుత్వ వైద్యశాలల పట్ల నమ్మకం, గౌరవం కలిగించే ప్రయత్నం చేయడాన్ని అందరూ ప్రశంసిస్తున్నారు. ప్రసూతి వైద్య నిపుణులు, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ విజయలక్ష్మి ఆమెకు కాన్పు చేయించారు. పండంటి ఆడబిడ్డకు కమిషనర్ సతీమణి గౌరీ జన్మనిచ్చారు. మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ

ప్రభుత్వ వైద్యశాల్లో కాన్పయిన భార్య వద్ద కమిషనర్

బాపట్ల ఏరియా వైద్యశాలలో కాన్పు చేయించడంతో ఎందరో పేదల్లో ప్రభుత్వ వైద్య శాలపట్ల నమ్మకం కలిగించారు.

చోరీలపై దర్యాప్తు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరం గ్రామంలో శుక్రవారం జరిగిన రెండు దొంగతనాలపై దర్యాప్తు చేస్తున్నట్లు రేణింగవరం ఎస్ఐ కె తిరుపతిరావు తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు. గ్రామానికి చెందిన దొడ్డి నాగేంద్రం, జగనన్న కాలనీలో నివాసముండే తిరుమలశెట్టి వినోద్ కుమార్ ఇంట్లో దొంగతనాలు జరిగిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ దొంగతనాలపై విచారణ కూడా జరుపుతున్నామని చెప్పారు. అనుమానితులను కూడా పరిశీలిస్తున్నా మని చెప్పారు.

రేణింగవరం ఎస్ఐ కెకె తిరుపతిరావు

విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపట్టాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్లో శనివారం జరిగిన విద్యా కిట్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. విద్య వ్యవస్థలోని లోపాల మూలాలను వెతికి పట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమర్థవంతమైన విద్యా విధానం ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరగటానికి కారణాలు తెలుసుకోవడంతోపాటు ఆయా లోపాలను సరిదిద్దాలని సూచించారు. పట్టణంలో 123ఏళ్ల పురపాలక ఉన్నత పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని అన్నారు. విద్యా ప్రమాణాలను మరింత పెంచే విధంగా కృషి జరగాలని అన్నారు. ఎందరో మహనీయులు చదువుకున్న పురపాలక ఉన్నత పాఠశాల ఘనమైన చరిత్ర సొంతం చేసుకుందని అన్నారు. ఉత్తీర్ణత శాతాన్ని మరింతగా పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పాఠశాల హెచ్ఎం బి రాజశ్రీ అధ్యక్షత వహించిన సభలో తొలుత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఆకుల సత్యనారాయణ దంపతులను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ నిరంజన్, దేవరకొండ ప్రసాద్, శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యా కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

వైసిపి మండల అధ్యక్షుడు రాజీనామా

ప్రజాశక్తి - కొల్లూరు

వైసిపి మండల అధ్యక్షులు సూర్యదేవర రామకృష్ణ శనివారం తన పార్టీ సభ్యత్వానికి, మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఇక నుండి రాజకీయాలకు దూరంగా ఉండాలనినిర్ణయించు కున్నానని అన్నారు.

వైసిపికి రాజీనామా చేసిన రామకృష్ణ

పుట్టావారిపాలెం వద్ద జాతీయ రహదారి పక్కనే వ్యర్థాలు

జాతీయ రహదారి పక్కనే వ్యర్థాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం గ్రామం ప్రక్కనే ఉన్న అద్దంకి - నార్కెట్‌పల్లి జాతీయ రహదారికి ఆనుకొని గ్రామంలోని వ్యర్థాలను వేస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే వారికి దుర్వాసన వెదజల్లుతుంది. గ్రామంలోని డంపింగ్ యార్డులో ఉండవలసిన వ్యర్థాలు రహదారి పక్కనే దర్శనం ఇవ్వడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అద్ద రోడ్డు జంక్షన్లోని చికెన్, మటన్ దుకాణాల వ్యర్థాలు కూడా అక్కడే వేస్తుండటంతో దుర్వాసన వస్తుంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు రహదారి ప్రక్కనున్న వ్యర్థాలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగ విరమణ సన్మాన సభ

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న బత్తుల శంకరరావు ఆదివారం ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, పలువురు ఉద్యోగులు శనివారం పూల మాలలు, దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జె సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ తప్పదని అన్నారు. 36ఏళ్ళ ప్రభుత్వ ఉద్యోగిగా వివిధ హోదాలో పనిచేసి ఎంపీడీఓగా బదిలీపై వచ్చి ఏడు నెలల పాటు

ఎంపిడిఒ దంపతులకు సన్మానం చేస్తున్న ఉద్యోగులు

పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో కలిసిమెలిసి పనిచేసి మంచి అనిపించుకున్నారని అన్నారు. కార్యక్రమంలో కురిచేడు ఎంపిడిఒ సీతారామయ్య, ఎంఈఓ కె వెంకటేశ్వర్లు, పిఆర్ ఎఈ ఎం వెంకటేశ్వర్లు, ఎపిఎం ఎం హనుమంతరావు, ఈఓఆర్డి శ్రీదేవి, హౌసింగ్ ఎఈ సిహెచ్ హనుమంతరావు, ఎపిఒ కె నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ సింగంశెట్టి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కె కరుణాకర్ పాల్గొన్నారు.

సింథైట్ ఫ్యాక్టరీపై కలెక్టర్ విచారణ

ప్రజాశక్తి - మేదరమెట్ల

సింథైట్ మిర్చి ఫ్యాక్టరీ నుంచి వెలువడే కోర్, దుర్గంధం నియంత్రణపై కమిటీ వేసి విచారణ జరిపిస్తామని ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ హామీ ఇచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా అభిప్రాయం, ఫిర్యాదులను ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తీసుకున్నారు. ప్రమాదకరమైన ఉద్గారాలు ఫ్యాక్టరీ నుంచి వెలువడు తున్నందున మిర్చి ఫ్యాక్టరీని ఎత్తివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పర్యావరణ అనుమతులతోనే ఫ్యాక్టరీని నడుపుతున్నామంటూ సదరు కంపెనీ ప్రతినిధులు ఇంఛార్జి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడకు చేరుకుని ఫ్యాక్టరీ వలన కలిగే నష్టాలను వివరిస్తూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేశారు. అధికారులు, గ్రామస్తులు, సదరు కంపెనీ ప్రతినిధుల నుంచి ఇంఛార్జి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, పర్యావరణానికి ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ చెప్పారు. మిర్చి ఫ్యాక్టరీలో ఎండుమిర్చి నుంచి నూనె ఉత్పత్తి చేసే క్రమంలో కోర్ వెలువడుతుందని గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే ఉద్గారాలపై పరిశీలిస్తామని అన్నారు. గ్రామస్తుల సమక్షంలోనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు విచారణ జరిపేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫ్యాక్టరీ పనిచేసే సమయంలోనే సమగ్ర విచారణ జరుపుతామన్నారు. తదుపరి విచారణ నివేదికను ప్రభుత్వానికి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఇటీవల ఐఐటి నిపుణుల ద్వారా ప్రాథమిక విచారణ జరిగిందని, సాంకేతిక నిపుణుల పరిశీలనతో వాస్తవాలు తెలుసుకుంటామని అన్నారు. వాగు పోరంబోకు భూముల్లో నుంచి అక్రమంగా రహదారి నిర్మించారని వచ్చిన ఫిర్యాదులపై విచారిస్తామన్నారు. మిరపకాయల పిప్పి కొలమానాలకు మించి వినియోగంపై సాంకేతిక పరమైన నిపుణుల ద్వారా సమగ్ర విచారణ చేయిస్తామని తెలిపారు. సింథైట్ మిర్చి ఫ్యాక్టరీ నుంచి మిర్చి నూనె ఉత్పత్తితో ప్రజలు అవస్థలు పడుతున్నారని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎఇ భాస్కరవర్మ తెలిపారు. మేదరమెట్ల వద్ద 2013లో ప్రారంభించిన మిర్చి ఫ్యాక్టరీ నుంచి తొలినాళ్లలో 60టన్నుల ఉత్పత్తి జరిగేదన్నారు. ప్రస్తుతం 100టన్నుల ఉత్పత్తి చేసేలా సామర్థ్యాన్ని ఫ్యాక్టరీ యాజమాన్యం పెంచిందన్నారు. ఈ క్రమంలో 40 టన్నుల మిరపకాయల పిప్పి బయటకు వస్తుందన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఇన్చార్జి కలెక్టర్ శ్రీధర్

మిరపకాయల పిప్పి వినియోగంతోనే కోర్ రావడం, సమీప గ్రామ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. మిరపకాయల పిప్పి వినియోగిస్తున్నారని చెన్నై ఐఐటి బృందం గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయాలను బోర్డ్ ఉన్నత అధికారులకు నివేదించామన్నారు. మిరప ఫ్యాక్టరీతో తమ గ్రామ యువతకు ఉద్యోగాలొస్తాయని ఆశించామని, కానీ ప్రజల ప్రాణాలను బలిగొనేలా ఉందని గ్రామస్తులు మద్దాల సంజీవరావు, మన్నే సుధాకర్, కనుమూరి ప్రసాదరావు, లక్ష్మణ స్వామి, శ్రీనివాసరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, అంకారావు, సురేష్ బాబు తెలిపారు. మిర్చి నుంచి ఉత్పత్తి చేసే నూనె లీకేజ్ అవడం, కోర్ అధికంగా ఉండడంతో 20వేల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ ఫిర్యాదు చేశారు. కాలుష్యం అధికంగా వస్తుందని ఫిర్యాదు చేసిన వారిపై ఫ్యాక్టరీ యాజమాన్యం దాడులు చేస్తుందని ఆరోపించారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే రసాయనాలతో ఎర్రబాలెం చెరువు కలుషితమై జంతువులు మృతి చెందుతున్నాయని వివరించారు. ఫ్యాక్టరీ వెనుక వైపున గుంతలు తీసి రసాయన వ్యర్థాలు బయటకు వదలడంతో సమీపంలోని పంట పొలాలు దెబ్బతింటున్నాయని చెప్పారు. ప్రజలు అవస్థలు పడుతున్నారంటూ ఫిర్యాదులు చేశారు. మేదరమెట్ల వద్ద పర్యావరణం పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ జి సూర్యనారాయణరెడ్డి, తహశీల్దారు సుశీల పాల్గొన్నారు.

అద్దేపల్లిలో ఉద్రిక్తత

- టిడిపి జెండా దిమ్మ ధ్వంసం
- అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నిప్పు
- వైఎస్ఆర్ విగ్రప్రతిష్టకు యత్నం
- వైసిపి ఇన్‌ఛార్జి అశోక్ మౌనదీక్ష, అరెస్టు

వైఎస్సార్ విగ్రహం పక్కన పగిలి ఉన్న టిడిపి దిమ్మె

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక అద్దేపల్లి దళితవాడలో రాజకీయం వివాదం రాజుకుంది. టిడిపి, వైసిపి నాయకుల మధ్య వైరం పెరిగింది. ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దళితవాడలోని పాఠశాల ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ భవనం ముందు ఉన్న తెలుగుదేశం జెండా దిమ్మెను పగలగొట్టారు. అదే దిమ్మె ప్రక్కన వైఎస్ రాజశేఖరరెడ్డి నిలువెత్తు విగ్రహం కూడా ఉంది. శనివారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో టిడిపికి చెందిన గ్రామస్తులు ఆ దిమ్మెను చూసి ఆగ్రహించారు. ఒకసారిగా గ్రామస్తులందరూ చూస్తూ ఉండగానే 30 మందికిపైగా ఆ ప్రాంతానికి చేరి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహంపై కొందరు పెట్రోల్ పోయేగా మరికొందరు అగ్గిపెట్టితో నిప్పంటించి దగ్ధం చేశారు. సంఘటన సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసరావు, వేమూరు సిఐ రామకృష్ణ, తహశీల్దారు ఐ మునిలక్ష్మి సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటన నియోజక వర్గంలో సంచలనం రేపింది. దీంతో వైసిపి నాయకులు విగ్రహాన్ని పరిశీలించి ఘటనకు పాల్పడిన తెలుగుదేశం నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం టిడిపి నాయకులు కూడా తమ పార్టీ దిమ్మె పగలగొట్టిన నేరస్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ఘటనపై మాజీ మంత్రి నాగార్జున పరిశీలన

అద్దేపల్లిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తగలబెట్టిన ఘటనపై మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై శ్రీనివాసరావు సంప్రదించారు. ఘటనకు బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎన్టీఆర్ విగ్రహానికి దోషం చేసిన దోషులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించిన సంఘటన ఉందని, అదే రీతిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నడూ లేనివిధంగా డెల్టా ప్రాంతంలో ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరమని ప్రజలు చర్చిస్తున్నారు.

దుండగుల దాడిలో దగ్ధమవుతున్న వైఎస్ఆర్ విగ్రహం

వైసీపీ ఇన్చార్జి వరికుట్టి అశోక్ బాబు ఘటన సమాచారం తెలుసుకొని హైదరాబాదు నుండి హుటాహుటిన అద్దేపల్లికి చేరారు. గ్రామంలోని వైఎస్సార్ విగ్రహాన్ని పరిశీలించి పోలీసులతో పరిస్థితిపై విచారించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టక ముందు నుండే టిడిపి నాయకులు వైసిపి కార్యకర్తలు ఇళ్లపై దాడులు, ధ్వంశాలు చేపట్టారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇచ్చింది కూల్చటానికి, దాడులకు పాల్పటానికి కాదని అన్నారు. అభివృద్ధి చేసి చూపించాలని కోరారు. ఎన్నడూ లేని విధంగా టిడిపి పాలనలో అరాచకాలు ఆదిలోనే పెరిగిపోయాయని అన్నారు. వీటిని ఇదే రీతిలో కొనసాగిస్తూ ఉంటే వైసిపి నాయకులు కూడా ప్రతిఘటన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామంలో తెలుగుదేశం దిమ్మెని రాత్రి సమయంలో టిడిపి గుండాలే పగలకొట్టి తెల్లవారిన తర్వాత పట్టపగలే అందరు చూస్తుండగా వైఎస్సార్ విగ్రహానికి పెట్రోల్ పోసి తగలబట్టడం అత్యంత హేయమైన చర్య అన్నారు. విగ్రహ దగ్ధానికి కారణమైన టిడిపి నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

మరో విగ్రహం ఏర్పాటుకు యత్నం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అద్దేపల్లి దళితవాడలో టిడిపి నాయకుల చేతిలో దగ్ధమైన వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించి అదే ప్రాంతంలో వైసిపి ఇన్చార్జి వరికుట అశోక బాబు మరో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దానిని గ్రామస్తులతోనే ఆవిష్కరించారు. తెలుగుదేశం అగ్రకుల పెత్తందారులు దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకు టిడిపి దిమ్మెను వాళ్లే పగలగొట్టి పట్టపగలు కొందరు చూస్తుండగానే దళితులచేతే వైఎస్ఆర్ విగ్రహాన్ని దగ్ధం చేసేందుకు పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వెనక టిడిపి నాయకులు తనుకుంట్ల సాయిబాబా హస్త ఉందని, ఆయనే ఇటీవల జగనన్న కాలనీలో శిలాఫలకాన్ని పగలగొట్టడం, రజకుల మధ్య గొడవలు పెట్టి వైసిపి నాయకుల పైనే కేసులు పెట్టించడం వంటివి చేశారని ఆరోపించారు. ఇదే రీతిలో చంపాడులో దళిత మహిళల వాలంటీర్‌ను విచక్షణ రహితంగా గాయపరిచారని ఆరోపించారు. మరో మారు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

మౌన దీక్ష చేపట్టిన వరికూటి అశోక్ బాబు

వరికూటి అశోక్‌బాబు మౌనదీక్ష

వైఎస్సార్ విగ్రహం ధ్వంసం చేసిన ప్రాంతంలోనే వైసీపీ ఇన్చార్జి వరకుటి అశోక్ బాబు మౌన దీక్ష చేపడతానని ప్రకటించగా విగ్రహ ఏర్పాటు ఇప్పుడు సాధ్యపడే అంశం కాదని పోలీసులు భావించారు. అక్కడున్న గ్రామస్తులను లాఠీలతో చెల్లాచెదురు చేశారు. దీక్షలో ఉన్న అశోక్ బాబును అరెస్టు చేసి రేపల్లె డీఎస్పీ కార్యాలయానికి తరలించారు. గ్రామంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వితంతువులు తదితర 11రకాలకు చెందిన పెన్షన్ దారులకు జులై 1న ఇంటి వద్దకే అందించనున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఫించను సొమ్మును రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1న రూ.4వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబందించి పెరిగి ఫించను సొమ్ము నెలకు రూ.వెయ్యి చొప్పున మూడు మాసాల బకాయి కలుపుకుని రూ.7వేలను సచివాలయ సిబ్బందిచే ఇంటి వద్దే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పాక్షిక దివ్యాంగులకు రూ.3వేల నుండి రూ.6వేలకు ఫించను పెంచిన విధంగా పంపిణీ చేస్తామని తెలిపారు. మండలంలో 10,028 మందికి పెన్షన్లను ఇళ్ల వద్ద నగదు రూపేణా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు అవసరం మేరకు ఇతర శాఖ ఉద్యోగుల సేవలను వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఒక్కొక్క ఉద్యోగికి 50గృహాలు చొప్పున ఫించన్ల పంపిణీ అప్పగించే విధంగా క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. ఒకే రోజు ఫించన్ల పంపిణీ పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఎవరైన మిగిలిపోతే రెండో రోజు అందజేస్తారని తెలిపారు.

ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి

మార్టూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జులై 1 నుంచి పెంచిన పెన్షన్ పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు ఎంపిడిఓ గోరికపుడి నితిన్ శనివారం తెలిపారు. వివిధ రకాల ఫించన్లు పొందుతున్న 10086మందికి జులై 1న రూ.6.9కోట్లు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. పెన్షన్ దారుల ఇంటింటికి వెళ్లి సచివాలయ ఉద్యోగులు పెన్షన్ పంపిణి చేయాలని ఆదేశించారు. వాలంటీర్ వ్యవస్థతో సంబంధం లేకుండా జులై 1న గ్రామాల్లో అందుబాటులో లేని ఫించన్ దారులకు 2న సచివాలయ సిబ్బంది ఇంటికే వచ్చి ఫించన్ అందజేస్తారని అన్నారు. ఫించన్ అందుకునే ప్రతి ఒక్కరు జులై 1న అందుబాటులో ఉండాలని కోరారు. ఒకే చోట సమూహాంగా ఉంచి ఫించన్ అందజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎంపిడిఓ గోరికపుడి నితిన్

మేదరమెట్ల : మండలంలో పెన్షన్లను ఈనెల 1న పెన్షన్లను లబ్దిదారులకు అందించాలని ఎంపిడిఒ సిబ్బందికి సూచించారు. 7425మందికి చెల్లించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

తీరని అన్యాయం చేశారు

ప్రజాశక్తి - సిఎస్ పురంరూరల్

తాను నిర్మించుకున్న పునాదిని తొలగించి తీరని అన్యాయం చేశారని, తమకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన ఇర్ల వెంకటాద్రి దంపతులు వేడుకున్నారు. సిఎస్‌పురంలోని పాముల వారి కాలనీ సమీపంలో వెంకటాద్రి దంపతులు వేసుకున్న బేస్మెంటును రెవెన్యూ అధికారులు తొలగించారు. తనకు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. 10ఏళ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఇంటి స్థలం ఇవ్వలేదని, విధి లేని పరిస్థితుల్లో ఇల్లు నిర్మించుకునేందుకు దాదాపు రూ.లక్ష ఖర్చు చేసుకున్నానని చెప్పారు. సిపిఎం కార్యదర్శి ఊస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హుల బేస్మెంట్లను తలగించవద్దని కోరారు. ఇల్లు లేని పేదలకు ఆ స్థలానికి పట్టా మంజూరు చేయాలన్నారు.

పగులగొట్టిన బేస్మెంట్ వద్ద బాధితులు

జిల్లా అభివృద్ధికి కృషి

- జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు
- దుమ్మా కొట్టిన టిడిపి ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో వ్యవ సాయం, విద్య శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, హౌసింగ్, సంక్షేమ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఒంగోలు ఎంపిమాగుంట శ్రీనివాసులు రెడ్డి, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, పర్వతరెడ్డి చంద్రశేఖర్, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ 2024 ఎన్నికలలో విజయం సాధించి పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలకు అభినందనలు తెలియజేశారు. ప్రజలు తాగునీటి ఎద్దడితో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి ప్రజలకు అవసరమైన తాగునీటిని ట్యాంకర్ల ద్వారా అందించాలని సూచించారు. ట్యాంకర్ల యజమానులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధికారులను కోరారు. నాడు- నేడు కార్యక్రమంలో పాఠశాలల్లో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫారం, నోటు పుస్తకాలు, విద్యా కానుకలను పూర్తి స్థాయిలో అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

దుమ్మా కొట్టిన టిడిపి ఎమ్మెల్యేలు

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని టిడిపి ఎమ్మెల్యేలు, ఓ వైసిపి ఎమ్మెల్యే దుమ్మా కొట్టారు. ఇద్దరు మంత్రులు హాజరు కాకపోవటం గమనార్హం. టిడిపికి చెందిన ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, సంతనూతలపాడు, చీరాల ఎమ్మెల్యేలు సమావేశానికి దుమ్మా కొట్టారు. వైసిపికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఉంటే కేవలం దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాత్రమే హాజరు కాగా, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ గైర్హాజరు అయ్యారు.

మోడల్ స్కూల్‌లో హాస్టల్ సదుపాయం కల్పించాలి

దర్శి నియోజకవర్గ పరిధిలో మోడల్ స్కూలులో హాస్టల్ సదుపాయం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కోరారు.

పార్టీలకతీతంగా జిల్లా అభివృద్ధికి కృషి

తాగునీరు, సాగునీటి కోసం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పశ్చిమ ప్రకాశం జిల్లా చిరకాల వాంఛ వెలిగొండ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన నిర్మించుకుంటే తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు ఉండవన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లకు మరమ్మతులు చేపడితే కింద ఉన్న ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుందన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించాలని అధికారులను జేసీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ కె.మాధురి, బాపట్ల డిఆర్ఒ సత్తిబాబు, నెల్లూరు జడ్‌పి సిఇఒ, మూడు జిల్లాలకు చెందిన పాల్గొన్నారు.

అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

- -1 నుంచి ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-కొండపి

అధికారులు నిబద్ధతో పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వద్ధుల సంక్షేమ, సచివాలయం మరియు గ్రామ వాలంటీరు శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు జులై1 పింఛను దార్లకు ఇంటి వద్దే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పొదిలి రోడ్డునున్న గుడిపల్లి చందు కల్యాణ మండపంలో కొండపి నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, వ్యవసాయ, పశు సంవర్ధక, విద్య, వైద్య ఆరోగ్య శాఖ, జల వనరులు, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, విద్యుత్ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్‌టిఆర్ భరోసా పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకూ పింఛన్లు నెల రూ.4 వేల వంతున అందజేయనున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత సీజన్‌లో డయేరియా, సీజనల్ వ్యాధులను దష్టిలో వుంచుకొని నీటి సరఫరా పథకాల వద్ద బ్యాక్టీరియా ఇండెక్స్‌ను పరిశీలించాలన్నారు. స్కూళ్లు, వసతి గహాలు రీఓపెన్ అయినందున స్కూళ్లు, వసతి గహాల ఓవర్ హెడ్ ట్యాంకులను క్లీన్ చేయించాలన్నారు. ప్రతి నెలా బ్యాక్టీరియా ఇండెక్స్ రిపోర్ట్‌ను పంపాలని ఆర్‌డబ్ల్యుఎస్ , విద్యా శాఖాధికారులను ఆదేశించారు. తాగునీటి నీటి సరఫరా పథకాలను పనులను త్వరితగతిన పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు సరిపడ విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రజల కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. డ్రాప్ అవుట్స్ లేకుండా, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యాశాఖ పనిచేయాలన్నారు. గండ్లు పడిన మరియు బలహీన పడిన చెరువు కట్టలను గుర్తించి వాటికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి డిఆర్‌ఒలు సుబ్బారెడ్డి, జాన్ ఎర్విన్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మా నాయక్, కొండపి, జరుగుమల్లి, టంగుటూరు, శింగరాయకొండ, మర్రిపూడి, పొన్నలూరు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి స్వామి

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ